# నెహ్రూ జాకెట్

*ఈ రోజు వీడియోలో స్క్రాచ్ నుంచి మనం నెహ్రూ జాకెట్ ని ఎలా కుట్టాలో నేర్చుకోబోతున్నాము.*



## అవసరమైన మెటీరియల్

40 ఇంచెలు పొడవు గల రెండు మీటర్ల ప్రింటెడ్ ఫ్యాబ్రిక్
40 ఇంచ్ వెడల్పు గల రెండు మీటర్ల లైనింగ్ ఫ్యాబ్రిక్స్.
¼ మీటర్ కెన్వాస్ ఫ్యూజింగ్
2 మీటర్ల జాకెట్ ఫ్యూజింగ్
నెహ్రూ జాకెట్ టెంప్లెట్ కోసం మీరు మా వెబ్ సైట్ www.ushasew.comనుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.
బీడెడ్ పిన్స్
చాక్
సిజర్
హ్యాండ్ నీడిల్
ఇంకా మ్యాచింగ్ త్రెడ్





దీన్ని ఎలా కుట్టాలో తెలుసుకోవాలన్న ఆశగా ఉంటే ఈ టూటోరియల్ మీ కోసం.మనము ఇప్పుడు టెంప్లెట్ మార్కింగ్, ఫ్యాబ్రిక్ కటింగ్, తరువాత దాన్ని రడీచెయ్యడం, పోకెట్ ఎటాచ్ చెయ్యడం , ముందు ఇంకా వెనకభాగం పీసెస్ జాయింట్ చెయ్యడం లైనింగ్ క్లాత్ రడీ చెయ్యడం , మెయిన్ ఫ్యాబ్రిక్ తో లైనింగ్ ఫ్యాబ్రిక్ కి అటాచ్ చెయ్యడం చివరిగా కాలర్ రడీ చెయ్యడం అనేది నేర్చుకోబోతున్నాము.



## స్టెప్ 1 : టెంప్లెట్ మార్క్ చేసి ఫ్యాబ్రిక్ కట్ చెయ్యాలి

మీకు నచ్చిన ఏదైనా ఫ్యాబ్రిక్ తీసుకోండి,ఫ్యాబ్రిక్ ని ఇలా ఓపెన్ చేసి లోపలి భాగం పైకి ఉన్నట్టు ఓపెన్ చెయ్యండి, టైమ్ సేవ్ చెయ్యడానికి మేము మెటీరీయల్ ని జాకెట్ ఫ్యూజింగ్ తో ఫ్యూజింగ్ చేశాము , ఫ్యాబ్రిక్ మీదా www.ushasew.com నుంచి డౌన్ లోడ్ చేసిన టెంప్లెట్ ని ఇలా పెట్టాలి , ముందుగా మార్క్ చేసిన ఫ్రంట్ టెంప్లెట్ ని ఇలా పైన పెడతాము,బీడెడ్ పిన్స్ సహాయంతో రెండు టెంప్లెట్స్ ని ఈ విధంగా పిన్ చెయ్యాలి, ఇది చాలా ముఖ్యమైన స్టెప్..ఎందుకంటే ఇది టెంప్లెట్ ని ఫ్యాబ్రిక్ మీద సెక్యూర్ చెయ్యడం వల్ల ట్రేస్ చెయ్యడానికి ఈజీ గా ఉంటుంది.






ఇది అయ్యాక ఒక చాక్ పీస్ తీసుకొని టెంప్లెట్ ని ఫ్యాబ్రిక్ మీద ట్రేస్ చేసుకోవాలి. కర్వ్స్ వచ్చేటప్పుడు చాలా జాగ్రత్త గా ఉండండి, ఎందుకంటే ఇది మీ ఫ్యాబ్రిక్ బాగా రావడానికి ముఖ్యమైనది. ఇప్పుడు టెంప్లెట్ నుంచి పిన్ తీసెయ్యండి, పిన్స్ తియ్యగానే ముందుగా కుషన్ లో పెట్టేయ్యండి, లేదంటే నొక్కులు ఏర్పడే ప్రమాదం ఉంది, పిన్స్ తీశాక టెంప్లెట్ ని పక్కన పెట్టండి, ఒక కత్తెర సహాయంతో పీసెస్ ని నీట్ గా కట్ చెయ్యండి,ఇది చాలా జాగ్రత్త గా మెల్లిగా చెయ్యాలి.










కట్ చేసిన తరువాత ముందు భాగాన్ని ఒక పక్కన తీసి పెట్టండి, ఇప్పుడు మిగిలిన భాగంపై రెండో సెట్ ఫ్రంట్ టెంప్లెట్ ని పెట్టండి, లెఫ్ట్ ఇంకా రైట్ రెండు పెట్టండి, టెంప్లెట్ ని సరైనా ప్లేస్ లో బీడెడ్ పిన్స్ సహాయం తో పిన్ చెయ్యండి, ముందు భాగం మెయిన్ రైట్ లో నుంచి మొదలు పెట్టి ఇంకో పీస్ వైపు వెళ్ళండి, పిన్ చేసిన తరువాత చాక్ పీస్ తీసి ఫ్యాబ్రిక్ మీద టెంప్లెట్ ని ట్రేస్ చెయ్యండి, ట్రేస్ చేసేటప్పుడు కర్వ్స్ లో జాగ్రత్త గా ఉండాలి, ఇది అవ్వగానే చాక్ పీస్ ని పక్కన పెట్టి ఫ్యాబ్రిక్ నుంచి టెంప్లెట్ ని అన్ పిన్ చెయ్యండి. కత్తెర సహాయం తో ట్రేస్ చేసిన లైన్ ని కట్ చెయ్యండి,ఈ చిన్న చిన్న పీసెస్ ని కట్ చెయ్యడమే చాలా కష్టం, కాబట్టి టెంప్లెట్ ని చాలా జాగ్రత్త గా మనము కట్ చేసుకోవాలి.








కట్ చేసిన పిసెస్ ని పక్కన పెట్టి మిగిలిన ఫ్యాబ్రిక్ తీసుకొని ఇక్కడ చూపించినట్టు గా మడిచి బ్యాక్ టెంప్లెట్ ని దాని మీద పెట్టండి, టెంప్లెట్ మీద ఒక సైడ్ లో ఆన్ ఫోల్డ్ అని రాసింది మీరు గమనించండి, ఇది ఫ్యాబ్రిక్ మడత మీద పెట్టడం చాలా అవసరం. బీడెడ్ పిన్స్సహాయంతో ఫ్యాబ్రిక్ మీద టెంప్లెట్ ని పిన్ చెయ్యండి, పిన్ చేసేటప్పుడు ఫ్యాబ్రిక్ ఒక రెండు లేయర్ల ను పిన్ అవుతుందా అని నోట్ చేసుకోండి. ఇది అవ్వగానే చాక్ తో ఫ్యాబ్రిక్ మీద ట్రేస్ చేయండి.ఈ స్టెప్ ని మెల్లగా జాగ్రత్త గా చెయ్యాలి, ట్రేస్ చేసిన తరువాత టెంప్లెట్ ని తీసెయ్యండి.ట్రేస్ చేసిన టెంప్లెట్ ని కత్తెరతో కట్ చెయ్యండి, మెల్లిగా స్థిరంగా బ్యాక్ పీస్ ని కట్ చెయ్యాలి.










మిగిలిన ఫ్యాబ్రిక్ ని మళ్ళీ మడిచి కాలర్ టెంప్లెట్ ని సీమ్ ఎలోస్ తో కలిపి ఇలా పెట్టండి, రెండు చివర్ల లోను పిన్ చేసుకోండి చాక్ తో ఫ్యాబ్రిక్ మీద దాన్ని ఇలా ట్రేస్ చేసుకోండి.కర్వ్ ఎడ్జెస్ ఎప్పుడు కొంచెం కష్టం గా ఉంటుంది,కానీ ప్రాక్టీస్ ప్రతి ఒకరిని పెర్ఫక్ట్ గా మారుస్తుంది, తరువాత టెంప్లెట్ ని అన్ పిన్ చేసి పక్కన పెట్టండి, అలాగే మనం ఫ్యాబ్రిక్ ని కట్ చేసేటప్పుడు కదలకుండా ఉండడానికి మళ్ళీ పిన్ పెట్టుకోవాలి, రెండు కాలర్ పీసెస్ కి కంటెస్టెంట్ గా ఒక షేప్ దొరకడం చాలా ముఖ్యం. ఇప్పుడే ఈ ఫ్యాబ్రిక్ ని ఒక కత్తెర సహాయంతో కట్ చేసుకోవాలి. కట్ చేయగానే ఫ్యాబ్రిక్ ని పక్కన పెట్టండి.






మీ దగర మిగిలిన క్లాత్ ని ఇప్పుడు తీసి పారెయ్యకండి, దీని మీద జాకెట్ టెంప్లెట్ ని పెట్టి సరైన ప్లేస్ లో ఇలా పిన్ చెయ్యండి. చాక్ తో టెంప్లెట్ ని ట్రేస్ చెయ్యండి, తరవాత పిన్స్ తీసి టెంప్లెట్ ని పక్కన పెట్టండి. పీస్ లను కట్ చేసి తియ్యండి.




ఇప్పటి వరకు మనం రెండు మెయిన్ లెఫ్ట్ ఇంకా రైట్ పీసెస్ ని కట్ చేశాము తరువాత రెండో ఫ్రంట్ పీసెస్ రెండు కాలర్ పీసెస్ తరువాత ఒక పోకెట్, బ్యాక్ సైడ్ పీసెస్ ని రడీగా ఉంచుకున్నాము.









ఇప్పుడు ఒక లైనింగ్ క్లాత్ తీసుకొని దాన్ని ఇలా పరవండి. ఇదేమో లోపలి భాగం , ఇదేమో బయటి భాగం. ఇప్పుడు లోపలి భాగం లో లెఫ్ట్, రైట్, ఫ్రంట్ లైనింగ్ అని మార్క్ చేయబడ్డ టెంప్లెట్ ని పెట్టండి, దాంతో జాకెట్ పోకెట్ టెంప్లెట్ ని పెట్టండి, ఇంతకు ముందు చేసిన అదే ప్రోసెస్ ని రీపీట్ చేద్దాము, ఈ టెంప్లెట్స్ ని బీడెడ్ పిన్స్ తో ఇలా పిన్ చెయ్యండి, మొత్తం టెంప్లెట్స్ ని పిన్ చెయ్యండి, అప్పుడే ట్రేస్ చేసేటప్పుడు ఫ్యాబ్రిక్ కదలకుండా ఇది చూసుకుంటుంది.. ఇది అయ్యాక టెంప్లెట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టి ట్రేస్ చెయ్యండి, ముందు పక్కమ్ లైనింగ్ టెంప్లెట్ తో మొదలు పెట్టి అలాగే మిగతా టెంప్లెట్స్ పక్కకి వెళ్ళండి. కర్వ్స్ చుట్టు ఇలా ట్రేస్ చేసేటప్పుడు చెయ్యి కదలకుండా ఉండడం చాలా ముఖ్యం ట్రేస్ చేసిన తరువాత పిన్ లను తీసేసి టెంప్లెట్స్ ని పక్కన పెట్టండి.














ట్రేస్ చేసిన లైన్స్ ని కట్ చెయ్యండి.. ఈ స్టెప్ ని మెల్లిగా జాగ్రత్త గా చెయ్యాలి, ఎందుకంటే అప్పుడే షేప్ ఇంకా కొలతలు కరక్ట్ గా వస్తాయి. ఈ మూడు పీస్ లను కట్ చేసిన తరువాత క్లాత్ ని ఫ్లిప్ చేసి రైట్ సైడ్ ని మీ వైపు కి పెట్టి వీడియో లో చూపించినట్టు గా ఫోల్డ్ చెయ్యండి, మడత పెట్టిన ప్లేస్ మీద బ్యాక్ టెంప్లెట్ ని పెట్టండి, ఆన్ ఫోల్డ్ అని రాసిన సైడ్ ఫ్యాబ్రిక్ ఫోల్డ్ మీద సరిగ్గా ఉందా అని చూసుకోండి, టెంప్లెట్ ని సరైనా ప్లేస్ లో పెట్టి ఫ్యాబ్రిక్ మీద పిన్ చెయ్యండి, చాక్ తో టెంప్లెట్ ని ట్రేస్ చెయ్యండి, ట్రేస్ చేసిన తరువాత ముందు లాగా పిన్ లను తీసేసి టెంప్లెట్ ని పక్కన పెట్టండి. కట్ చేసేటప్పుడు ఫ్యాబ్రిక్ కదలకుండా ఉండేటట్టు ఫ్యాబ్రిక్ మీద మళ్ళీ పిన్ లను పెట్టండి, ఆ తరువాత ట్రేస్ చేసిన లైన్స్ మీద కత్తెరతో కట్ చెయ్యండి.

ఇప్పటి వరకు మనం లైనింగ్ క్లాత్ నుండి ముందు భాగం లెఫ్ట్, ముందు భాగం రైట్, వెనకభాగం అలాగే జాకెట్ పోకెట్ పీసెస్ ని కట్ చేశాము , ఈ పీస్ లు అన్నీ పక్కన పెట్టండి.





తరువాత ఫ్యూజింగ్ ఫ్యాబ్రిక్ ని తీసుకొని హాఫ్ గా మడత పెట్టండి, కలర్ అని మార్క్ చేసిన టెంప్లెట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టి ఇలా ట్రేస్ చేసుకోండి.ఇది అయ్యాక సిజర్ తీసుకొని ఆ పీస్ ని కట్ చెయ్యండి అంతే చూసారా?ఫస్ట్ స్టెప్ అయిపోయింది .



## స్టెప్ 2 : పోకెట్ ని తయారు చెయ్యడం ఇంక దాని ముందు ఫ్యాబ్రిక్ కి ఎటాచ్ చెయ్యడం





రెండు జాకెట్ పిసెస్ మెయిన్ ఫ్యాబ్రిక్ ఒక లైనింగ్ క్లాత్ తీసుకోండి,ఈ రెండు ఫ్యాబ్రిక్ ని రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ సైడ్ లో వీడియో లో చూపిస్తున్నట్టు గా ఈ విధంగా ఇలా పిన్ చేసుకోండి, ఇప్పుడు మనం దీన్ని కలిపి కుట్టబోతున్నాము.




పిన్ చేసిన ఫ్యాబ్రిక్ ని ఉషా వండర్ స్టిచ్ ప్లస్  మెషిన్ దగ్గరకు తీసుకు రండి,జాకెట్ పోకెట్ టాప్ ఎడ్జ్ ని ప్రెషర్ ఫుట్ కింద అలైన్ చేసుకోండి.ప్యాట్రర్న్ స్టిచ్ సెలక్టెడ్ డైల్ ని A కి సెట్ చేసి ఇది స్టైట్ స్టిచ్ కోసం అలాగే స్టిచ్ లెంగ్త్ ని 2.5 కి సెట్ చేసుకోండి. ఇప్పుడు కుట్టడం మొదలు పెట్టండి.చివరికి వచ్చిన తరువాత ప్రెషర్ ఫుట్ ని లిఫ్ట్ చేసి దారాల్ని  కట్ చేసి పిన్ లను తీసెయ్యండి, మంచి ఫినిషింగ్ కోసం ఎక్కువగా ఉన్న దారాల్ని కట్ చేసెయ్యండి.




ఇప్పుడు మనం జాకెట్ పోకెట్ యొక్క టాప్ ఎండ్ ని కుట్టేశాము ,ఇప్పుడు పోకెట్ ని ఓపెన్ చేసి వీడియో లో చూపిస్తున్నట్లు గా పోకెట్ ని లోపల వైపు కి మడత పెట్టండి, అన్ని సైడ్స్ లోను పావు అంగుళము వదిలిపెట్టాలన్న విషయం మర్చిపోకండి, ఈ మడత ని సెట్  కుట్టటానికి  కుత్తానికి ఈజీ గా ఉండడానికి జాకెట్ పోకెట్ ని మనం రన్ చెయ్యాలి,వేనకభాగం మడిచే ముందు దాన్ని ఫుల్ గా రన్ చేసుకోవాలి.






ముందుచెప్పినట్టు గానే అన్ని సైడ్స్ లోను పావు  అంగుళం   ఇలా వదిలిపెట్టాలి, కార్నర్స్ లో రన్ చెయ్యడానికి సులభంగా ఉండేలా ఫ్యాబ్రిక్ మీద ఇలా నాచెస్ పెయ్యాలి,పోకెట్ ఎడ్జ్ ని లైనింగ్ మీద మడత పెట్టి స్లాష్ చేసేటప్పుడు మడత మీద రన్ చెయ్యాలి , రన్ చేసేటప్పుడు చెయ్యి కాల్చుకోకుండా జాగ్రత్త గా ఉండాలి, అలా మడత పెట్టి దాని మీద  రన్ చేయండి,  రన్ చేసిన తరువాత జాకెట్ పోకెట్ ని పక్కన పెట్టి ఇంకా ముందు పక్క లెఫ్ట్ పోకెట్ ని బయటికి తియ్యండి,రైట్ సైడ్ పైన ఉండేలా ఇలా పెట్టి టాప్ నుంచి పది అంగుళాలు కొలుచుకొని మార్కు చేసుకోండి, రన్  చేసుకున్న  జాకెట్ పోకెట్ ని 10 అంగుళాలు మార్క్ కి కింద పెట్టండి, దీన్ని స్టైట్ గా నలగకుండ పెట్టాలి, లెఫ్ట్ ఇంకా రైట్ సరిగ్గా ఉందా అని మీరు జాగ్రత్త గా చూసుకోవాలి,టాప్ ని అలాగే వదిలేసి మిగతా ఎడ్జెస్ ని మనం కుట్టబోతున్నాము.










ప్రెషర్ ఫుట్ కింద జాకెట్ పోకెట్ ని అలైన్ చేసి కుట్టడం మొదలు పెట్టండి, కుట్టేటప్పుడు పిన్ లను తీసెయ్యండి, చివరికి వచ్చేసరికి పీవర్ టెక్నిక్ ని వాడండి .దీని ద్వారా మనం సూదిని లిఫ్ట్ చెయ్యకుండానే మనం క్లాత్ ని తిప్పొచ్చు. ఇలా చెయ్యడం వల్ల అది మొత్తం ఒకే కుట్టు గా ఉంటుంది, అయిపోయ్యేటప్పుడు చివరిలో రివర్స్ స్టిచ్ వెయ్యడం మర్చిపోకండి, ఈ స్టెప్ ద్వారా మీ కుట్ల ని మీరు సెక్యూర్ చేసుకోవచ్చు.ఎక్స్ ట్రా దారాల్ని కట్ చేసుకోండి , ఇప్పుడు మనం జాకెట్ పోకెట్ ని మెయిన్ ఫ్యాబ్రిక్ తో కుట్టేశాము , చూశారు కదా.

## స్టెప్ 3 :షోల్డర్స్ ని కుట్టి ముందు ఇంకా వెనకభాగంపీస్ ని జాయింట్ చెయ్యాలి









ఇప్పుడు తరువాత స్టెప్ లో ఇంకొక్క మెయిన్ ఫ్రంట్ ఫ్యాబ్రిక్ ని తియ్యండి, తరువాత టూ టోరియల్ లో చూపించినట్టు బ్యాక్ ఫ్యాబ్రిక్ ని రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ లో ఈ విధంగా పెట్టాలి.సరిగ్గా షోల్డర్స్ ని అలైన్ చేసి ఇలా పిన్ లు పెట్టాలి, ఇది రెండు సైడ్స్ లోను చెయ్యండి, ఇప్పుడు మనం షోల్డర్స్ ని కుట్టడం మొదలు పెడదాము.

పిన్ చేసిన ఫ్యాబ్రిక్ ని ఉషావండర్ స్టిచ్  ఉషా మిషన్ దగ్గరకు తీసుకొచ్చి కుట్టడం మొదలు పెట్టండి, షోల్డర్ ని ప్రెషర్ ఫుట్ కింద పెట్టి అలైన్ చేసి కుట్టండి, మెల్లిగా చివరి దాకా అలా కుడుతూ వెళ్ళండి,చివరిలో రివర్స్ స్టిచ్ వెయ్యడం మర్చిపోకండి, ఒక  పక్కన పూర్తి అవ్వగానే ఇంకొక్క షోల్డర్ ని కుట్టడం  మర్చిపోకండి , మీ ఫైనల్ స్టిచ్ చూడ్డానికి ఈ విధంగా ఉండాలి.

## స్టెప్ 4 :లైనింగ్ ఫ్యాబ్రిక్ ని తయారు చెయ్యడం .












ఇప్పుడు మనం లైనింగ్ ఫ్యాబ్రిక్స్ సంగతి  చూద్దాం    , ముందు పక్కన లైనింగ్ పీసెస్ తరువాత మెయిన్ ఫ్యాబ్రిక్ లో మనం కట్ చేసిన రెండు ముందు భాగం పీసెస్ ని తియ్యండి, ఇందులో చూపించినట్టు ఇలా పెట్టండి, ఇప్పుడు ముందు భాగం ముందు భాగాని చూస్తూన్నట్టుగా లైనింగ్ ఫ్యాబ్రిక్ మీద సరైన చోటు లో పిన్ చెయ్యండి,ఇంకోవైపు కూడా ఇలాగే చెయ్యాలి.

ఇప్పుడు మనం దీన్ని  ఒక రౌండ్ స్టెట్ కుట్లు వేసి  తరువాత కలిపి కుడదాం.పిన్ చేసిన ఫ్యాబ్రిక్ ని ప్రెషర్ ఫుట్ కింద అలైన్ చేసి కుట్టడం మొదలు పెట్టండి, చివరికి వచ్చేసరికి కుట్టడం ఆపేయండి, ఎక్స్ ట్రా దారాలని ఇలా కట్ చెయ్యండి. ఈ పీస్ ని పక్కన పెట్టి ఇదే ప్రొసెస్ ని ఇంకో వైపు కి  చెయ్యాలి. స్టెట్ కుట్లు వేసే ప్రతి సారి మొదట్లోను చివరి లోనుఎప్పుడు రివర్స్ స్టిచ్ వెయ్యడం మర్చిపోకండి,

ఇప్పుడు లైనింగ్ ఇంకా మెయిన్ ఫ్యాబ్రిక్ ని కలిపి కుట్టడం చూశారు,ఇప్పుడు మడత ని ఓపెన్ చేసి దాని మీద ఇలా రన్ చేసుకోవాలి, రెండు ఫ్యాబ్రిక్ ని రన్  చేసుకోండి. రన్ చేసిన ముక్క ని తీసి బయటభాగం, బయటభాగం చూసేట్టు పెట్టండి.






పిన్ చేసిన సెక్షన్స్ ని ఇప్పుడు కుడదాము .పిన్ లను తీసేస్తూ షోల్డర్ ప్రెషర్ ఫుట్ కింద అలైన్ చేసి కుట్టడం మొదలు పెట్టండి, ఇది అయి పోయిన తరువాత  ఇంకో సైడ్ కూడా ఇదే పోర్సెస్ ని మొదలు పెట్టండి, మీరు కుట్టింది చూడ్డానికి ఈ విధంగా ఉండాలి.

## స్టెప్ 5:మెయిన్ క్లాత్ తో లైనింగ్ ఫ్యాబ్రిక్ ని ఎటాచ్ చెయ్యడం.




డ్రాయింగ్ బోర్డ్ మీద పెట్టి షోల్డర్స్ కుట్టిన తరువాత  లైనింగ్ ఫ్యాబ్రిక్ ని సేపరేట్ గా పెట్టి  మెయిన్ ఫ్యాబ్రిక్ ని తీసుకోండి,దాన్ని పూర్తి గా తెరవండి, బయట భాగం మిమ్మల్ని చూసినట్టు ఉండాలి దాని మీద లైనింగ్ ని పెట్టండి, బయటభాగం, బయటభాగం చూసినట్టు ఉండాలి.




ఇప్పుడు మనం ఆర్మ్ హోల్స్ ఇంకా లైనింగ్ క్లాత్ సైడ్స్ ని మెయిన్ ఫ్యాబ్రిక్ తో అటాచ్ చెయ్యబోతున్నాము.ఆటాచ్ చేసిన తరువాత సైడ్ సీమ్ ని కుట్టాలి, కానీ అంతకు ముందు వీడియో లో చూపించినట్టుగా రెండు సైడ్స్ లోను బోటమ్ లోంచి 3.5 ఇంచెస్ మార్క్ చేసుకోవాలి.







ఇలా మనం ఎందుకు చేస్తున్నాము అని వీడియో లో నేను మీకు తరువాత చెప్తాను ,ముందుగా లైనింగ్ ఇంకా మెయిన్ ఫ్యాబ్రిక్ ని అటాచ్ చేసేది ఎలాగో చూద్దాము, ఫ్యాబ్రిక్ ని ఉషా వండర్ స్టిచ్ ప్లస్ దగ్గరకి తీసుకెళ్ళండి, ఇందులో పాయింట్ చేసినట్టుగా మనం ఇప్పుడు ఈ ఫ్యాబ్రిక్ ని నెక్ లైన్ ఎక్స్ టెన్షన్ నుంచి కుట్టబోతున్నాము నెక్ లైన్ ఎక్స్ టెన్షన్ నుండి మొదలు పెడదామా?




ఎడ్జెస్ లో పివర్ టెక్నిక్ ని యూజ్ చేసి ఇలా కుడుతూ వెళ్ళాలి, ఇప్పుడు జాకెట్ ఓపెనింగ్ నుంచి మెల్లగా బోటమ్ వరకు వెళ్ళాలి, సైడ్ లో మూడు అంగుళాలు మార్క్ వచ్చేవరకు వెళ్ళి ఆ తరువాత మెల్లగా ఆపండి , ఇంకొక్క పక్కకి మూవ్ చేసి అదే ప్రోసెస్ ని రిపీట్ చెయ్యండి, నెక్ లైన్ చుట్టు ఒక అంగుళం కుట్లు వేసుకోండి.




తరువాత ఇందులో చెప్పినట్టు జాకెట్ ఓపెనింగ్ ని కుట్టడం మొదలు పెట్టండి. నెక్ లైన్ లో మొదలు పెట్టి నెమ్మదిగా స్థిరంగా జాకెట్ ఓపెనింగ్ పైపు కుడుతూ వెళ్ళి బోటమ్ లో ఆపండి.  తరువాత సైడ్స్ పక్కకి వెళ్ళండి, మూడు అంగుళాలు మార్క్ వచ్చేదాకా వెళ్ళి తరువాత ఆపండి.











ఇప్పుడు మనం వెనక భాగానికి వెళ్దాము, ఫ్యాబ్రిక్ ని మడవండి,అప్పుడే మనం వెనక వైపు మూడు అంగుళాల మార్క్ ని మనం క్రియేట్ చెయ్యగలము.లెఫ్ట్ ఇంకా రైట్ రెండు పక్కల ఇలాగే చెయ్యండి, ఇది అయ్యిపోయాక మార్క్ చేసిన పాయింట్ నుండి బోటమ్ లైన్ ఇంకా మార్క్ చేసిన లైన్ వరకు కుడుతూ వెళ్ళాలి,పీవర్ టెక్నిక్ ని యూజ్ చేసి ఈ పూర్తి ఫ్యాబ్రిక్ ని మనం జాగ్రత్త గా కుట్టాలి, ఇది అయ్యాకఎక్స్ట్రా దారాన్ని కట్ చెయ్యండి.






ఇప్పుడు ఆర్మ్ హోల్స్ ని కుట్టబోతున్నాము ,ఫ్యాబ్రిక్ ని సరిగ్గా మ్యాచ్ చేసి ఫుట్ కింద అలైన్ చేసుకోండి. ఆర్మ్ హోల్స్ మాత్రం జాయింట్ చేసి ఆర్మ్ హోల్ అయ్యిపోయేదాక మూడు అంగుళాలు మార్క్ చేసి దాన్ని అలాగే వదిలేయండి, ఇంకొక్క వైపు కూడా ఇలాగే చెయ్యండి, ఇది అయ్యిపోగానే వీడియో లోచూపించినట్టుగా ఫ్యాబ్రిక్ యొక్క సెక్యులర్ ఏరియాస్ లో కూడా ఆర్మ్ హోల్ లో ఇంకా బోటమ్ హెమ్ లో నాచెస్ ని క్రియేట్ చెయ్యాలి అప్పుడే ఈ డ్రెస్ వేసుకొనేటప్పుడు ఫ్యాబ్రిక్ బాగా సెట్ అవుతుంది, ఆర్మ్ హోల్ లో మొదలు పెట్టి బోటమ్ హెమ్ కి వెళ్దాము ,దానితో నెక్ లైన్ ని క్లాష్ చేసి ఇందులో చూపించినట్టుగా కాలర్ అమ్స్ ని ట్రిమ్ చెయ్యండి, ఇంకోవైపు కూడా ఇలాగే చెయ్యండి, ఆర్మ్ హోల్ లోను, బోటమ్ హెమ్ లోను నాచెస్ ని క్రియేట్ చెయ్యండి,తరువాత ఇందులో చూపించినట్టు గా కార్నర్ అమ్స్ ని ట్రిమ్ చెయ్యండి.




## స్టెప్ 6:సైడ్ సీమ్స్ ని ఫినిష్ చెయ్యడం.




ఇప్పుడు మనం సైడ్ సీమ్స్ పని చూద్దాం , ఫ్యాబ్రిక్ ని ఇలా తిరగతిప్పుకోండి, ముందు పక్క సీమ్ ఇంకా వెనకపక్క సీమ్ ని కలిపి కుట్టబోతున్నాము.. కానీ దీన్ని మనం మెయిన్ ఫ్యాబ్రిక్ లో కుట్టాలి,






రెండు ఫ్యాబ్రిక్ ని ప్రెషర్ ఫుట్ కింద అలైన్ చేసి కుట్టడం మొదలు పెట్టండి, స్లిట్ నుండి మొదలు పెట్టి ఆర్మ్ హోల్ వరకు కుట్టాలి,ఇలా ఆర్మ్ హోల్ పక్కకి రాగానే ఇది సరిగ్గా అలైన్ అయ్యిందా అని చూసుకొని కుట్టడం మొదలు పెట్టండి, ఇప్పుడు మనం లైనింగ్ ఫ్యాబ్రిక్ మీద కంటిన్యూస్ గా కుట్టబోతున్నాము , ముందు ఇంకా వెనకభాగం లో ఉన్న లైనింగ్ పీసెస్ ని కలిపి స్లిట్ నుండి దాదాపు 5 అంగుళాలు వచ్చేదాకా కలిపి ఇలా కుట్టాలి,కుట్టడం లాక్ చేసి దారాన్ని కట్ చెయ్యండి లైనింగ్ ని అలాగే వదిలేసి మెయిన్ ఫ్యాబ్రిక్ మీద చివరి దాకా అలాగే కుడుతూ రండి,మెయిన్ ఫ్యాబ్రిక్ మీద మాత్రమే కుట్టి తర్వాత లైనింగ్ ఫ్యాబ్రిక్ మీద కుట్టండి




















అయిపోయిన తరువాత దారాన్ని కట్ చెయ్యండి, ఇప్పుడు మనం సైడ్ సీమ్ లైనింగ్ భాగాన్ని వదిలేయడం మీరు చూశారు, దీన్ని మనం తరువాత చేత్తో హెమ్మింగ్ చెయ్యాలి, ఇంకొక్క సైడ్ సీమ్ ని కుట్టడానికి మళ్ళీ ఇదే ప్రొసీజర్ ఫాలో అవ్వండి.

మీ ఫైనల్ స్టిచ్ చూడ్డానికి ఇలా ఉండాలి,ఇప్పుడు మడతల మీద మొత్తం రన్ చేయండి బోటమ్ నుంచి మొదలు పెట్టి జాకెట్ ఓపెనింగ్ వరకు రన్ చెయ్యండి, మడత షార్ప్ గా తెలియడానికి ఇలా అడ్జెస్ చేస్తూ రన్ చేస్తూ వెళ్ళండి.. ఆర్మ్ హోల్ మీద రన్ చెయ్యడం మరిచి పోకండి ఇది చాలా ముఖ్యమైన స్టెప్ .

ఎందుకంటే ఇదే మీ ఫ్యాబ్రిక్ యొక్క సుపీరియర్ ఫినిషింగ్ ని ఇస్తుంది,ఇప్పుడు మనం ముందు పక్క మడత, బోటమ్ , ఆర్మ్ హోల్స్ , సైడ్ సీమ్ అన్నిటిని రన్ చేశాము.

## స్టెప్ 7: కాలర్ ని తయారు చేసి దాన్ని అటాచ్ చెయ్యడం.

చివరి స్టెప్ కాలర్ ని అటాచ్ చెయ్యడం. ఫ్యాబ్రిక్ ని ఒక వైపు పెట్టి కాలర్ ని ఇప్పుడు తీసుకోండి. మీ దగ్గర రెండు మెయిన్ ఫ్యాబ్రిక్ పీసెస్ ఇంకా రెండు ఫ్యూజింగ్ క్లాత్స్ ఉండాలి, మెయిన్ ఫ్యాబ్రిక్ యొక్క కాలర్ పీస్ ని ఇలా తిప్పి వీడియో లో చూపించినట్టుగా ఫ్యూజింగ్ ఫ్యాబ్రిక్ ని ఈ విధంగా పెట్టాలి, తరువాత రెండు ఫ్యాబ్రిక్ లను రన్ బోర్డ్ మీద పెట్టి ఉషా రన్ బాక్స్ తో ఈ రెండు పీసెస్ ని మెల్లగా మెయిన్ ఫ్యాబ్రిక్ మీద ఫ్యూసింగ్ ఫ్యాబ్రిక్ ని ప్రెస్ చేసి రన్ చెయ్యాలి, తరువాత ఇంకొక్క ఫ్యూజింగ్ ఫ్యాబ్రిక్ ని మెయిన్ ఫ్యాబ్రిక్ మీద పెట్టి మళ్ళీ రెండింటిని కలిపి ప్రెస్ చెయ్యండి, ఇది అవ్వగానే కాలర్ పీస్ ని ఫ్లిప్ చెయ్యండి, అప్పుడు బయట భాగం మీ వైపు తిరుగుతుంది, ఆ తరువాత మెయిన్ ఫ్యాబ్రిక్ ని రైట్ సైడ్ రైట్ సైడ్ ఫెసింగ్ లో ఇలా పెట్టాలి, ఇప్పుడు మనం సైడ్స్ ఇంకా టాప్ సెక్షన్ ని కుట్టబోతున్నాము .




క్లాత్ పీస్ ని మీ ఉషా వండర్ స్టిచ్ ప్లస్ దగ్గరకు తీసుకొచ్చి కుట్టడం మొదలు పెట్టండి, పీవర్ టెక్నిక్ ని యూజ్ చేసి మూడు పక్కల పూర్తిగా ఒకే స్టిచ్ వేశారా అని చూసుకోండి,






ఇది అయ్యిపోగానే దారాన్ని కట్ చెయ్యండి, ఈ మూడు సైడ్ లను కుట్టి ఉంది.ఇప్పుడు మీరు చూడొచ్చు. ఇప్పుడు సీమ్ ఎలోన్స్ ని ఫోల్డ్ చేసి వీడియో లో చూపించినట్టు గా దాని మీద రన్ చెయ్యండి, ఒక సైడ్ కి ఒక సారి మాత్రమే రన్ చెయ్యాలి. ఇది అయిపోగానే మళ్ళీ కాలర్ ని తిరగతిప్పుకోవాలి, ఇప్పుడు దీని మీద ఇలా ఐన్ చెయ్యండి, ఇప్పుడు మనం కాలర్ ని ఫినిష్ చేశాము, దీన్ని మనం నెహ్రూ జాకెట్ తో అటాచ్ చేసేద్దాము,మెయిన్ ఫ్యాబ్రిక్ ని బయటికి తియ్యండి,






కాలర్ ఫ్యాబ్రిక్ ని కుట్టని భాగం మీద పిన్ చెయ్యండి, లోపల భాగం నుంచి వీడియో లో చూపించినట్టుగా మెయిన్ ట్రెండ్ భాగానికి లైనింగ్ కి పిన్ అవుతుందా అని చూసుకోండి, ఇది అయిపోగానే పిన్ చేసిన పీసెస్ ని ఉషా మెషీన్ దగ్గరకు తీసుకొచ్చి కుట్టడం మొదలు పెట్టండి, కుడుతున్నప్పుడు పిన్ లను తీసెయ్యండి, అలాగే మెల్లగా కాలర్ వైపు వెళ్ళండి.







కుట్టడం అయిపోయాక కాలర్ లో ఉన్న కుట్టని చోటు ని హెమ్మింగ్ చెయ్యాలి. బోటమ్ లోపల సీమ్ ఆలోన్స్ ని మడతపెట్టి ఇంకోదాన్ని దాని మీద ఇలా పెట్టి ఇలా వీడియో లో చూపించినట్టు గా లోపల వైపు కి మడత పెట్టాలి ఈ స్టెప్ చాలా ట్రిక్కి గా ఉంటుంది.కాబట్టి మనం చాలా జాగ్రత్త గా ఉండాలి ఇప్పుడు మడత మీద మనం కుట్టాలి, సీమ్ ఆలోన్స్ ని కుడుతూ అలాగే కాలర్ పూర్తి గా కుట్టండి, మీరు చేసిన తరువాత చూడ్డానికి ఇలా ఉండాలి.






మనం దాదాపు పూర్తి చేశాము, ఫినిషింగ్ టచ్ కి తరువాత కుడదాము అని వదిలిపెట్టిన సైడ్ సీమ్స్ ని హెమ్మ్ చెయ్యాలి . ఇప్పుడు లైనింగ్ ఫ్యాబ్రిక్ ని కలిపి దాని మీద కుట్టాలి, ఇది రెండు వైపులా చెయ్యండి, అయిపోగానే  మీరు కుట్టిన వాటిలో ఎక్స్ ట్రా దారం ఉంటే కట్ చేసి తీసెయ్యండి, ఇప్పుడు మనం పూర్తి చేశాము.

నెహ్రూ జాకెట్ ని మీకు నచ్చినట్టు మీరు డిజైన్ చేసుకోవచ్చు. మేము ఒక మ్యాచింగ్ ఎక్ససరీ , ఒక బ్రైట్ కలర్ పోకెట్ స్క్వేర్స్ ని చేర్చాము,  ఇది చూడ్డానికి ఎంతో స్టైలిష్ గా ఉంది కదా? పెళ్లి సీజన్ల కి ఉండవలసిన అవసమైన డ్రెస్ ఇది. స్టైలిష్  సెక్షన్ లో ఇంకా ఏం చూడాలనుకుంటున్నారో తెలియజెయ్యండి.
ఈ టూటోరియల్ ని లైక్ చెయ్యడం మర్చిపోకండి.. దీనిని  మీ టైలర్ ఫ్రెండ్స్ కి మర్చిపోకుండా షేర్ చెయ్యండి, ...!!!